# Har Ghar Tiranga-August-15-2024

వార్త

## ప్రతి గ్రామంలోని ప్రతి ఇంటిపైన జాతీయ జండా ఉండాలి

రైల్వే కోడూరు అర్బన్, ఆగష్టు13,ప్రభాతవవార్త :

కోడూరులోని ప్రతి గ్రామంలోని ప్రతి ఇంటిపైన జాతీయ జండా ఉండాలని ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన హర్ ఘర్ తిరంగా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమమంలో ముందుగా జాతీయ జండాను ఊపి గ్రామంలోని ఇంటింటికీ తీసుకెళ్లాడం జరిగింది. అంతే గాకుండా జాతీయ జండా ప్రతి ఇంటి పైన ఉండాలని ప్రజలను చైతన్య పరిచారు. ముఖ్యంగా జాతీయ జండా ప్రాముఖ్యతను, వివరించారు. తర్వాత విధ్యార్థులు ర్యాలీగా బయలుదేరి బుడుగుంట పల్లెలోని ప్రతి ఇంటికి వెళ్లి జాతీయ జండా ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంమలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి, రమేష్, కళాశాల అద్యాపకులు పాల్గొన్నారు.




Date: 14/08/2024, Edition: Kadapa(Kadapa Dist), Page: 4
Source : https://epaper.vaartha.com/




## 'ప్రతి ఇంట్లో జాతీయ జెండా ఎగరాలి'

అన్నమయ్య: రైల్వేకోడూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో 'హర్ ఘర్ తిరంగా' అనే కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ప్రిన్సిపాల్ జాతీయ జెండా ఊపి గ్రామంలోని అన్ని ఇండ్లలో జాతీయ జెండా ఉండాలని తెలిపారు. జాతీయ జెండా ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రమేష్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

Posted on Aug 13, 2024 @ 6:12 PM

# హర్‌ఘర్ తిరంగా ద్వారా ప్రతి ఒక్కరిలో దేశభక్తి

**● మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి**

రాయచోటి(కలెక్టరేట్), ఆగస్టు 13: హర్ ఘర్ తిరంగా ద్వారా ప్రతిఒక్కరిలో దేశభక్తి పెంపొందించేలా కార్యక్రమాలు నిర్వహించాలని రాష్ట్ర రవాణా యువజన క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన తిరంగా బ్యానర్‌పై మంత్రి సంతకం చేశారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ జాతీయ సమగ్రతను, సమైక్యతను, కాపాడడం మనందరి బాధ్యత అని, ఆజాదీకా అమృత్ మహోత్సవంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన హర్‌ఘర్ తిరంగా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై దేశసమగ్రతను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైల్వే కోడూరు ఎమ్మెల్యే శ్రీధర్, టీడీపీ పార్లమెంటు అధ్యక్షుడు జగన్‌మోహన్‌రాజు, బీజేపీ ఇన్‌చార్జ్ సాయిలోకేశ్ తదితర రాజకీయ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

**రాజంపేట:** రాజంపేటలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ముందస్తుగా మంగళవారం 100 అడుగుల జాతీయ జెండాతో తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ గాంధీ విగ్రహం నుంచి పాత పోలీసు లైను, ఆర్‌ఎస్ రోడ్డు, పాతబస్టాండు, మెయిన్‌రోడ్డు, శివాలయం, అమ్మవారిశాల మీదుగా బండ్రాళ్లవీధి గుండా తిరిగి గాంధీ విగ్రహం వరకు చేరుకుంది. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నంద్యాల జిల్లా ఇన్‌ఛార్జి పోతుగుంట రమేష్‌నాయుడు మాట్లాడుతూ ప్రతి ఇంటిపైన జాతీయ జెండాను ఎగురవేయాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆదినారాయణ, బీజేపీ పట్టణ అధ్యక్షుడు గుణవర్మ, బీజేపీ కిసాన్‌మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఇ.పాపయ్య, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పి.సూర్యచంద్ర, మండల అధ్యక్షుడు నవీన్‌కుమార్, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



హర్‌ఘర్ తిరంగా వద్ద మంత్రి, కలెక్టర్ తదితరులు

**రాజంపేటటౌన్:** పట్టణంలో ఆజాదీకా అమృత్ మహోత్సవ కార్యక్రమంలో బాగంగా హర్‌ఘర్ తిరంగా ర్యాలీ కార్యక్రమాన్ని మంగళవారం తహసీల్దార్ మహబూబ్ చాంద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ ర్యాలీ పట్టణంలోని కొత్తబస్టాండు నుంచి మార్కెట్‌మీదుగా పాతబస్టాండ్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంఈవో రఘునాధ్‌రాజు, ఆర్‌ఐ రాజేష్, మండల సర్వేయర్ వెంకటసుబ్బయ్య, డీటీ లవన్‌కుమార్, వీఆర్వోలు, వీఆర్‌ఏలు, విద్యార్థులు పాల్గొన్నారు.

**రైల్వేకోడూరు(రూరల్):** మండలంలోని బుడుగంటపల్లె గ్రామంలో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ యం.భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మంగళవారం కళాశాల ఆవరణలో విద్యార్థులతో కలిసి బుడుగుంటపల్లె గ్రామంలో ర్యాలీ నిర్వహించి ప్రతి ఇంటికి జాతీయ జెండా అందజేసి జెండా ప్రాముఖ్యతను గ్రామస్తులకు వివరించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి.రమేష్, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

**రామాపురం:** కేంద్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ప్రతి ఇంటిపైన జాతీయ జెండాను ఎగురవేయాలని తహసీల్దార్ రామాంజనేయులు అన్నారు. మండల కేంద్రంలో వెంకటేశ్వర, గౌతమ్ హైస్కూల్ విద్యార్థినీ, విద్యార్థులతో జాతీయ జెండాను మూడు రోడ్ల కూడలి నుంచి తహసీల్దార్ కార్యాల యం వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సూర్యనారాయణ రెడ్డి, ఎంఈవో రామకృష్ణుడు, ఈవోపీఆర్‌డీ ఉషారాణి, ఆర్‌ఐ రవికుమార్, సచివాలయ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**లక్కిరెడ్డిపల్లె:** ఈ నెల 15వ తేదిన హరఘర్ తరంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంఈఓ చక్రేనాయక్ పేర్కొన్నారు. మంగళవారం లక్కిరెడ్డిపల్లెలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల విద్యార్థులచే స్థానిక మూడు రోడ్ల కూడలి నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ పద్మావతి, ఏఓ గురుప్రసాదు, బ్లాక్ కోఆర్డనేటర్ వెంకటరామిరెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు వెంకటరామరాజు, ఏపీఎం నిరంజన్, వ్యవసాయ అధికారి రమేష్‌బాబురావు, విద్యార్థులు పాల్గొన్నారు.